క్లుప్తంగా

నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపు

అమరావతి: మండల పరిధిలోని పలు గ్రామాల్లోని భూములను జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు తహసీల్దారు విజయశ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైకుంఠపురం, అమరావతి, అత్తలూరు, ధరణికోట, దిడుగు, లింగాపురం, మునగోడు, పెదమద్దూరు గ్రామాల భూములను ఇక నుంచి క్రయ విక్రయాలు జరుపుకోవచ్చని పేర్కొన్నారు.

చలో అలంపూర్ పోస్టర్ల ఆవిష్కరణ

క్రోసూరు: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 7న జరగనున్న చలో అలంపూర్ మహా పాదయాత్ర పోస్టర్లను ఆ పార్టీ నాయకులు గురువారం ఆవిష్కరించారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొడవటి కృపారావు, నందిగం దేవదాసు, వేమవరపు జీవన్ మాదిగ, ప్రకాశ్ మదిగ, రవి మాదిగ, కొమ్మవరపు మరియమ్మ, మాదిగ లక్ష్మి, మాదిగ ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు ఐక్యతతో ఉండాలి

అచ్చంపేట: ఆర్యవైశ్యులంతా పార్టీలకు అతీతంగా ఐక్యతతో ఉండాలని ఆర్యవైశ్య జిల్లా ప్రముఖుడు కట్టమూరి అప్పారావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం రాత్రి జరిగిన సంఘ సభ్యుల సమావేశం జరిగింది. తమకు ఎవరైతే ప్రాధాన్యమిచ్చి, గుర్తింపునిస్తారో వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిగా గుండా రమేష్ బాబును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష ఎన్నిక పత్రాన్ని కట్టమూరి అప్పారావు రమేష్‌బాబుకు అందజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా నిస్వార్థంగా ఆర్యవైశ్యుల ఐక్యతగా పాటుపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మండ్రు నాగేశ్వరరావు, జిల్లా సంఘ కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాసరావు, ప్రస్తుత అధ్యక్షుడు అనుమోల వెంకటేశ్వరరావు, పూర్వాధ్యక్షుడు అన్నవరపు శ్రీనివాసరావు, అనుముల శేషగిరిరావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

బైబిల్‌లో స్త్రీ పాత్రపై అవగాహన



క్రోసూరు: స్థానిక లూథరన్ దేవాలయంలో గురువారం స్త్రీల మహా సభ జరిగింది. స్థానిక పాస్టరమ్మ మాచర్ల హెప్సిబా అధ్యక్షత వహించగా లూథరన్ సంఘం మధ్యమ గుంటూరు సినడ్ మహిళా అధ్యక్షురాలు ఎస్.శాంతి సునీత ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. బైబిల్ గ్రంథంలో స్త్రీల నాయకత్వం గురించి వివరించారు. నేటి సమాజంలో స్త్రీలు అన్ని విషయాలలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీలు అశేషంగా పాల్గొన్నారు. అనంతరం బైబిల్ క్విజ్, పాటలు, వ్యాస రచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక పాస్టర్ రెవ.డాక్టర్ ఎం.సుందరరావు, సంఘ పెద్దలు పర్యవేక్షించారు.

22న చంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీ ఎన్నిక

నరసరావుపేట: సత్తెనపల్లి నియోజకవర్గంలోని అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలోని చంద్రా లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీకి ఈనెల 22న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. దీని కోసం అడ్‌హాక్ కమిటీ చైర్మన్‌గా బి.నరసింహారావు, వైస్‌చైర్మన్‌గా మేక సాంబశివరావులను తాత్కాలికంగా ఎన్నిక చేశారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అధ్యక్షతన చంద్రా లిఫ్ట్ ఇరిగేషన్ సొసైటీ ఎన్నికలపై సమీక్ష చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఈనెల 22న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నా రు. తదుపరి చర్యలు ఏపీ ఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, అచ్చంపేట ఎమ్మార్వో కలిసి ఎన్నికలకు కావల్సిన చర్యలు తీసుకోనున్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ఎంఆర్ కల్పశ్రీ, డీఆర్వో కె.వినాయకం పాల్గొన్నారు.

సమన్వయంతోనే మండల అభివృద్ధి

నరసరావుపేట రూరల్: మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ మూరబోయిన సుబ్బాయమ్మ తెలిపారు. మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వ అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. సమావేశంలో ఐ.కె.పి. ఏపీఎం భరత్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని 1942 డ్వాక్రా సంఘాలకు రూ.40 కోట్లు బ్యాంక్ రుణాలు అందజేసినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రతినెలా రెండు సార్లు వైద్యులు గ్రామాన్ని సందర్శిస్తారని మెడికల్ ఆఫీసర్ మమతా తెలిపారు. జగనన్న తోడు కార్యక్రమంలో 743 మందికి రూ.74 లక్షల ఆర్థికసాయాన్ని రుణంగా అందజేసినట్టు వివరించారు. బసికాపురంలో జలజీవన్ మిషన్‌లో చేపట్టిన పనులు నాసిరకంగా ఉన్నాయని ఎంపీటీసీ వంపుగుడి జాన్ తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ ఎస్.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ధ్యేయం

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన
- విస్తృతంగా వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు



మాచాయపాలెంలో బీపీ పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

రాజుపాలెం: ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అనుపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డితో కలసి ఆయన ప్రారంభించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రి అంబటి మాట్లాడుతూ కుటుంబంలో ఒక్క వ్యక్తి అనారోగ్యంపాలైతే ఆర్థికంగా ఇబ్బందులు పడుతారని అన్నారు. ముఖ్యంగా పేద వర్గాలు మరింతగా కుంగిపోతారని పేర్కొన్నారు. దీనిని గుర్తించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకొచ్చారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పక్కాల సూరిబాబు, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మ, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి, వైస్ సర్పంచ్ గ్రంధం కుమారి, ఏఎంసీ డైరెక్టర్ నల్లగొర్ల తిరుపతమ్మ పాల్గొన్నారు. అనుపాలెంలో జరిగిన వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు సుష్మ, ప్రవీణ్‌కుమార్, డాక్టర్ కృష్ణకుమార్, డాక్టర్ కిషోర్ కుమార్ 561 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 320 మందికి బీపీ, షుగర్ టెస్టులు చేసి, మందులు పంపిణీ చేశారు. 184 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, త్వరలో కళ్లజోళ్లు ఇస్తామని తెలిపారు. గతంలో కంటి పరీక్షలు నిర్వహించిన వారికి మంత్రి అంబటి, మాజీ ఎమ్మెల్యే యర్రం కళ్లజోళ్లను అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం

బెల్లంకొండ: రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి «జగనన్న ఆరోగ్య సురక్ష» పథకం ద్వారా వైద్యాన్ని ప్రజల ఇళ్ల వద్దకు తీసుకువచ్చారని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గురువారం మాచాయపాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎంతో మంది సరైన అవగాహన లేక ఆరోగ్యంపై అశ్రద్ధ చేయడం వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకుంటారని ఎమ్మెల్యే అన్నారు. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తి.. పేద కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంకల్పమన్నారు. వైద్యఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. రోగులకు మందులతో కూడిన సురక్ష కిట్‌లను, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 322 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు క్యాంప్ ఇన్‌చార్జ్ డాక్టర్ కె.వి.కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి, తహసీల్దారు నిర్మల, ఎంపీడీవో వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఓర్సు సాంబశివరావు, గ్రామ సర్పంచ్ రామనబోయిన ఆదిగోపాలరావు, వైస్ ఎంపీపీలు బూదాటి మరియదాసు, అహ్మద్‌పాషా, ఎంపీటీసీ నరసింహానాయక్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వైద్య సేవలు

రాజుపాలెం(నకరికల్లు): ప్రతి ఇంటికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ గీతాంజలి తెలిపారు. నకరికల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. వైద్య నిపుణులు చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శ్రీనునాయక్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగమణి 405 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 223 మంది బీపీ, షుగర్, అప్తమాలజిస్టు డాక్టర్ భార్గవి 71 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, సర్పంచ్ అంజమ్మ, ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, తహసీల్దారు నగేష్, సూపర్ వైజర్లు రామాంజనేయులు, భ్రమరాంబ పాల్గొన్నారు.

పేదలందరికీ నాణ్యమైన వైద్యం

క్రోసూరు: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వం అందిస్తోందని పంచాయతీ విస్తరణాధికారి పి.శివరామయ్య అన్నారు. క్రోసూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. 350 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు డాక్టర్ బాల అంకమ్మబాయి, డాక్టర్ సాద్, డాక్టర్ పి.మమత, డాక్టర్ రమేష్, డాక్టర్ తబసం పాల్గొని వైద్య పరీక్షలు చేశారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, విస్తరణాధికారి శిఖాశ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య రక్షణే లక్ష్యం..

అమరావతి: పేదల ఆరోగ్య రక్షణ లక్ష్యమని ఎంపీపీ మేకల హనుమంతరావు అన్నారు. మండలంలోని మునగోడు సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్యక్రమంలో అత్తలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శివరత్న కుమార్ మాట్లాడుతూ వైద్యులు తేజశ్విని, స్వర్ణరేఖ, అవినాష్ 402 మంది పరీక్షలు నిర్వహించి, మందులు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంతా విష్ణు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, మునగోడు పీఏసీఎస్ అధ్యక్షుడు సింగం పుల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రోసూరులో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు



మునగోడులో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు



నందిగామలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ గౌతమి

ప్రజలకు మెరుగైన వైద్యం..

అచ్చంపేట: మండలంలోని కొండూరులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. గ్రామంలో 322 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 11మందికి గర్భిణులకు, 158 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. 116 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. వైద్యాధికారులు డాక్టర్ ఎం.అన్నారావు, డాక్టర్ రాంబాబు, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సుమిత్ర వైద్య సేవలందించారు. సర్పంచ్ రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు చొప్పరపు రామయ్య, యల్లమంద, సైదరాజు, రంగా అచ్చంపేట పీహెచ్‌సీ సిబ్బంది శివనాగేశ్వరి, పి.వెంకట్రావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం..

సత్తెనపల్లి: మండలంలోని నందిగామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. ఎంపీడీవో సత్యనారాయణ ఈ శిబిరాన్ని పర్యవేక్షించారు. వైద్యులు డాక్టర్ పి.గౌతమి, డాక్టర్ ఎం.అనూష రాణి, డాక్టర్ షేక్ జబీర్, డాక్టర్ బి.రఘువీర్ 396 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 25 మందిని ఉన్నత వైద్యశాలలకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. మందులు పంపిణీ చేశారు. 713 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. 14 మందికి నేత్ర స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, 78 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. 11 మందికి నేత్రాలకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆళ్ల జగ్గయ్య, కొల్లా నరేష్, జంగాల సంపత్ కుమార్, పాటిబండ్ల శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, తదితరులు ఉన్నారు.

విశ్వసిస్తేనే సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ ఆశీర్వదించండి

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- అబ్బూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



వృద్ధుడికి సంక్షేమ లబ్ధి కరపత్రం అందిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందని, న్యాయం జరిగిందని విశ్వసిస్తేనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ఆశీర్వదించి, గెలిపించాలని ప్రజలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు కోరారు. అబ్బూరు గ్రామంలో రెండవ రోజు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రామంలోని 295 గృహాలను సందర్శించి మంత్రి అంబటి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే కర పత్రాలను ఇంటింటికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనకు బేరీజు వేసుకొని పారదర్శకమైన సంక్షేమాభివృద్ధిని అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని కోరారు. గత చరిత్రలో అధికారంలో ఉండగా ఏ శాసన సభ్యుడు ఈ స్థాయిలో ఇంటింటికి తిరగలేదని మంత్రి గుర్తుచేశారు. గత నాలుగేళ్లుగా అందిస్తున్న ఆదర్శవంతమైన పరిపాలన స్ఫూర్తితోనే ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చామన్నారు. రాజకీయాలకు అతీతంగా నాయకులు విభేదాలను విస్మరించి, గ్రామాభివృద్ధికి సమష్టి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు యర్రం వెంకటేశ్వర రెడ్డి, ఏపీ ఎడ్యుకేషనల్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చైర్మన్ యనమాల నాగార్జున యాదవ్, వైఎస్ఆర్ సీపీ మండలాధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కరరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలకా జైపాల్, సర్పంచ్ గొలదారి అన్నపూర్ణమ్మ, ఎంపీటీసీ మానుకొండ ఆలేఖ్య, మాజీ ఎంపీటీసీ మానుకొండ చంద్రశేఖర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేయలేని అభివృద్ధి, సంక్షేమాన్ని నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో ఆయన గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే కావాలి అనే అంశంపై సదస్సు నిర్వహించి, మాట్లాడారు. నాలుగున్నరేళ్ల ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఎమ్మెల్యే నంబూరు అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఎవరూ ఊహించని అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు, మోసపూరిత ప్రచారాలను కార్యకర్తలు ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని ఎమ్మెల్యే నంబూరు పిలుపునిచ్చారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టినందుకే చంద్రబాబు జైల్లో ఉన్నారని, తప్పు చేసి జైల్లో ఉన్న వారిని ధర్నాలు, దీక్షలు, డప్పు కొట్టడాలు చేస్తే బయటకు పంపరని ఎద్దేవా చేశారు. ఇప్పటికే సీఎం వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమం కారణంగా పెదకూరపాడులో టీడీపీకి అభ్యర్థులు దొరకటం లేదన్నారు. భారీ మెజార్టీతో పెదకూరపాడులో వైఎస్సార్ సీపీ జెండాను మరోసారి ఎగురవేసి జగనన్నకు కానుకగా ఇద్దామని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ మండలాధ్యక్షుడు వెలది అప్పారావు, ఎంపీపీ పి.కోటయ్య, జెడ్పీటీసీ జమీలా గఫూర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటి దాను, సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, అనుముల శ్రీనివాసరెడ్డి, గల్లా గురుపాదం, సయ్యద్ అబ్దుల్ రహీం, కూనల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

బెల్లంకొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, పేదల జీవితాలు బాగుపడతాయని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గురువారం మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలోని కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పద్మా వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. నవరత్నాల పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. వన్నాయపాలెంలో రూ.12లక్షలు, చంద్రాజుపాలెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఓర్సు సాంబశివరావు, జెడ్పీటీసీ సభ్యుడు గాదె వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్ గాదె మిల్లు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు బూదాటి మరియదాసు, అహ్మద్ పాషా, సొసైటీ ప్రెసిడెంట్ భద్రయ్య పాల్గొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపాలెం సర్పంచ్‌గా గంగిరెడ్డి హనుమాయమ్మ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన మాజీ సర్పంచ్ బద్దూరి శ్రీలక్ష్మి శేషిరెడ్డిని ఎమ్మెల్యే సత్కరించారు.

పేదలకు మంచి జరగాలన్నదే జగనన్న ఆశయం

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- 75 త్యాళ్లూరులో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: పేదలకు మంచి జరగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. 75 త్యాళ్లూరు గ్రామంలో గురువారం రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకరరావు నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించారు. సంక్షేమ వివరాలు తెలిపే కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచి వల్లే తాము ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామన్నారు. 25 ఏళ్లుగా ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న కన్నా లక్ష్మీనారాయణ, పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న కొమ్మాలపాటి శ్రీధర్ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, సొసైటీ చైర్మన్ కల్లి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పరిశుద్ధకుమారి, ఎంపీటీసీ భవానీరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ వజ్రాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



పెదకూరపాడు: వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పరస, బలుసుపాడు గ్రామాల మధ్య గురువారం చోటుచేసుకుంది. పెదకూరపాడు ఎస్సై వెంకట్రావు వివరాల మేరకు..సత్తెనపల్లికి చెందిన చిన్నం మరియదాను (42) ఆటోలో ప్రయాణికులను అమరావతిలో దింపి, తిరిగి సత్తెనపల్లి వస్తున్నాడు.. ఈ క్రమంలో పెదకూరపాడు నుంచి వస్తున్న మరో ప్యాసింజర్ ఆటో బలుసుపాడు, పరస గ్రామాల మధ్య ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మరియదాసు ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. మరో వాహనం డ్రైవర్ మహేష్‌కు స్వల్ప గాయాలయ్యాయి.ఆ సమయంలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మృతుడి భార్య ఝాన్సీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందించారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోండి

కావల్యాపురం: జాతీయ గ్రామీణ జీవనోపాదుల మిషన్ ద్వారా స్వయం సంఘాల్లోని మహిళ సభ్యులు అభ్యున్నతికి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నట్లు డీఆర్‌డీఏ కార్యాలయం డీపీయం బొల్లెపల్లి శ్రీలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో జాతీయ మిషన్ పథకంలో భాగంగా గ్రామసమాఖ్యా సంఘాల్లోని ప్రతినిధులకు యానిమేటర్లు శిక్షణా తరగతులు నిర్వహించారు.

దుర్వినియోగం చేయరాదు

చిలకలూరిపేటటౌన్: విద్యార్థులునోటు పుస్తకాలను వృథా చేయరాదని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చెప్పారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఐటీసీ, అసిస్ట్ ఆధ్వర్యంలో వెల్‌బీయింగ్ ఆట్ ఆఫ్ వేస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఒక టన్ను కాగితం తయారు చేయటానికి 20 చెట్లను ఉపయోగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రంగారావు, స్కూల్ డైరెక్టర్ దండా పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

సత్తెనపల్లి: బాలిక అదృశ్యంపై సత్తెనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వివరాల మేరకు.. రెంటపాళ్ల గ్రామానికి చెందిన రాయల అంకమ్మ, వెంకన్న దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గ్రామంలో ఇంటి వద్దనే కారపు మిల్లు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి చిన్న కుమార్తె ఈ నెల 2న ఉదయం కోడలు తిరుపతమ్మతో కలిసి పొలం పనులకు వెళ్తూ.. మార్గ మధ్యలో బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి, తిరిగి రాలేదు. అనంతరం ఆమె ఆచూకీ లభించక పోవడంతో తల్లి అంకమ్మ సత్తెనపల్లి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు సత్తెనపల్లి రూరల్ పోలీసులు గురువారం తెలిపారు.

చికిత్స పొందుతూ...

నరసరావుపేట టౌన్: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ వీరేంద్రబాబు గురువారం తెలిపారు. ఇస్లాంపేటకు చెందిన గట్ల శ్రీలత (36) పదేళ్ల క్రితం భర్త చనిపోవడంతో వంట పనులు చేసుకుంటూ జీవిస్తోంది. ఆమెకున్న ఇద్దరు పిల్లలు బెంగళూరులోని అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుకుంటున్నారు.. ఒంటరితనాన్ని భరించలేక గత నెల 24వ తేదీ ఎలుకల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు ఆమెను గుంటూరు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది.

లింగాకర్షక బుట్టల పంపిణీ

చిలకలూరిపేటటౌన్: గులాబిరంగు పురుగు నివారణకు మగ రెక్కల పురుగులను పెద్ద మొత్తంలో బుట్టలలో బంధించి ఆడరెక్కల పురుగుల ద్వారా సంతానోత్పత్తిని తగ్గించవచ్చని వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ వీవీ విజయలక్ష్మి చెప్పారు. గురువారం మండలంలోని కావూరు గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ మురళి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పి రామాంజనేయులు, జిల్లా వనరుల కేంద్రం డీడీఏ ఎస్ శివకుమారి, నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ, టి శ్రీలత పాల్గొన్నారు.

ఘనంగా మందిర ప్రతిష్ట

నాదెండ్ల: చిరుమామిళ్ళ గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన మేరిమాత మందిర ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక విచారణ గురువు మార్క్వెవర్, తెనాలి ఫాస్టర్ శిలవయ్య, యడ్లపాడు ఫాస్టర్ సుభాష్ చంద్రబోస్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి, సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదె సుజాత, నాదెండ్ల సొసైటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, యన్నం రవీంద్రారెడ్డి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విరాళాలు అందించిన యన్నం రవీంద్రారెడ్డి కుటుంబీకులను ఫాస్టర్లు అభినందించారు. భారీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొండెద్దు జగన్నాధరెడ్డి, శ్యామల వెంకటరెడ్డి, మేకల రామిరెడ్డి, భవనం శ్రీనివాసరెడ్డి, యన్నం శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ బ్రహ్మారెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థిక సాయం

చిలకలూరిపేటటౌన్: స్కేటింగ్‌లో ప్రతిభ చూపించి పట్టణానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆర్యవైశ్య విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములు చెప్పారు. గురువారం పట్టణంలోని సంస్థ కార్యాలయంలో స్కేటింగ్ క్రీడాకారుడు తేజేష్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. త్వరలో చైనా దేశంలో జరిగే ఏషియన్ క్రీడల్లో పాల్గొంటున్న సందర్భంగా ఆర్థిక సహాయం రూ. 20 వేలు అందజేశారు. కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు సత్యనారాయణ, కృష్ణుడు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

రొంపిచర్ల: మండలంలో గోగులపాడు గ్రామంలో గల తెలుగు బాప్టిస్ట్ చర్చిలో గురువారం మండల పాస్టర్ల సంక్షేమ సహవాస సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పాస్టర్లు వారి సంక్షేమము గురించి చర్చించుకున్నారు. అనంతరం మండల పాస్టర్ల సంక్షేమ సహవాస సంఘం నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పి.జీవానందం, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.క్రాంతి, సెక్రటరీగా జి.నిర్మలమ్మ, వైస్ సెక్రటరీగా ఎం.ప్రభుదాసు, ట్రెజరర్‌గా ఎస్.ఆదాం, వైస్ ట్రెజరర్‌గా ఎ.దేవదానం, సలహాదార్లుగా కె.పద్మ, కె.యాకోబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.విజయకుమార్, ఎం.పాల్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని పాస్టర్లు అభినందించారు.